# బంగారు కొట్లాట



‘అక్కా! అక్కా!’ అని పిలుస్తూ లోపలకి వచ్చిన స్వర్ణ ఇల్లు నిశ్శబ్దంగా ఉండటం చూసి హాలులో ఎవరి మానాన వారున్న ‘మంజు’నీ, ‘మధు’నీ చూసి, “ఏరా! అమ్మలేదా?” అనడిగింది. ఆమె వెనకే అంజన, అనిల్ వచ్చారు. వాళ్లని చూడగానే పిల్లలకి హుషారు వచ్చి “మీ అక్క మామీద అలిగింది! మమ్మల్ని తిట్టి తిట్టి అలసిపోయింది!” నేరంగా చెప్పింది మంజు.

“ఎందుకు?” అనడుగుతున్న ప్రశ్నకి బదులుగా గదిలోంచి వచ్చిన ఇందిర.

“ఎందుకేమిటే? ఇరవై నాలుగ్గంటలూ పోట్లాటే! ఇద్దరికీ ఒక్క నిమిషం పడిచావదు. సర్ది చెపుదామంటే ఎవరికి చెప్పినా వినరు!” అని విసుక్కొంటూ అక్కమాటకి

సి.హెచ్. కామేశ్వరి

వంతపాడుతూ.

"అవునక్కా! మా ఇంట్లోనూ అదే వరుస! అన్నీ అమర్చి పెడ్తున్నా, అన్నీ సమకూరుస్తున్నా ఒకళ్లంటే మరొకళ్లకి పడదు. భోజనందగ్గర గొడవ, టీ.వీ.దగ్గర గొడవ, పడకల దగ్గర గొడవ, మనపిల్లలే కాదక్కా! అసలు ఇప్పుడు పిల్లలే అలా ఉన్నారు. ఒక్కరికీ సర్దుబాటు గుణం లేదు. అంతా స్వార్థం! ఏమన్నా అంటే ఇంగ్లీషులో వాదనలు ఛీ...ఛీ... వినుగొస్తోంది!" తన మనసులో అక్కసంతా వెళ్లగ్రక్కింది స్వర్ణ.

"అయ్యబాబోయ్ పిన్నీ! నువ్వేదో రక్షిస్తా వనుకుంటే నువ్వుకూడా మా బుర్ర తినేస్తావా!" భయాన్ని నటిస్తూ అన్నాడు.

"ఏమిట్రా రక్షించేది? కలసిమెలసి ఉండండ్రా అని చెప్తే తప్పా! స్వంత తోడబుట్టిన వారిపైన ప్రేమాభి మానాలు ఉండవు. బయటివాళ్లకి 'హాయ్' 'గోయ్' అనడం రాఖీలు కట్టడం! కట్టించు కోవడంతప్ప రక్త సంబంధం అంటే మీకు తెలుసా?" అంది స్వర్ణ.

"అది తెలిస్తే గొడవేముంది? అసలు రక్తసంబంధం సినిమా వందసార్లు చూపిం చాలి. అప్పుడైనా అన్నాచెల్లెలు, అక్కా తమ్ముళ్లు ఎలా ఉండాలో తెలుస్తుంది! మనం ఆరుగురం కలసిమెలసి పెరిగాం. మన పెద్దమ్మ, పిన్నివాళ్ల పిల్లలతో కూడా కలసిమెలసి ఉండేవాళ్లం. వీళ్లు ఇద్దరిద్దరూ కూడా ఉండలేకపోతున్నారు!" అంది ఇందిర.

"మీరసలు దెబ్బలాడుకునేవారే కారా పెద్దమ్మా!" వెటకారంగా అడిగాడు అనిల్.

"వీళ్లకసలు అంత స్వాతంత్ర్యం ఎక్కడుందీ ఆ రోజుల్లో" అంజన దీర్ఘం తీసింది.

"మీ మొహం మా చిన్నప్పటి అల్లర్లు దెబ్బలాటలు చెప్తే ఆశ్చర్యపోతారు! చిన్నతనంలో కొట్టుకున్నా తిట్టుకున్నా ఒకరంటే ఒకరం ప్రాణంగా ఉండేవారం. ఇప్పుడూ అలాగే ఉంటున్నాం. మీరు చూడటం లేదా! మామయ్యలు పిన్నమ్మలు ఎంత చక్కగా ఉంటారో! మీలాగ అయితే మా అమ్మానాన్నలకు పిచ్చి పట్టేది.

"మొదలైపోయింది ఫ్లాష్‌బ్యాక్" అన్నట్లు మొహాలు పెట్టారు అంజన, మంజు, మధు, అనిల్. అవేవీ పట్టించుకోని ఇందిర, స్వర్ణ తమ బాల్యాన్ని స్మృతులతో త్రవ్వి చెప్పటం మొదలుపెట్టారు.

000

నోట్సు రాసుకుంటున్న స్వర్ణమూతికి వెన్న పులిమి, "అమ్మా! చూడవే! స్వర్ణ వెన్నంతా తినేసింది!" అనంటూ ఖాళీ వెన్నగిన్నెని స్వర్ణ ముందు పెట్టాడు శివరామ్.

"ఛీ... ఛీ...! నేను వెన్న అస్సలు తినను. అన్నీ అబద్ధాలు" ఏడుపు గొంతుతో అంటోన్న స్వర్ణని వెక్కిరిస్తూ, "అవును అందరి ఎదురుగా తినవు! దొంగపిల్లిలా అప్పుడప్పుడు ఎవరూ చూడకుండా తింటావుకదూ!" అంటున్న అన్నగారిని చూసి ఉక్రోషంతో దబదబా బాదింది స్వర్ణ. "అమ్మ రాక్షసీ! చంపేస్తున్నావే!" అంటుంటే ఇందిర స్వర్ణ,



కమల, శివరామ్‌ని గట్టిగా పట్టుకొని, "తొందరగా రావే అమ్మా! అన్నీ తనే చేసి మా మీద పెట్టేస్తున్నాడు" అని గోలగోలగా అరిచారు.

ఆ అరుపులకు రాధమ్మ వచ్చి "ఆడపిల్లలై ఉండి ఆ అరుపులేమిట్రా! ఒక్క నిమిషం ఇల్లు ప్రశాంతంగా ఉండనివ్వరు! ఒరేయ్ శివరామ్! ఏమిట్రా ఈ గొడవ! ఒకళ్లూ ఇద్దరూ కాదు ఆరుగురిని కన్నాను నా ఖర్మ! తలనొప్పిగా ఉందని పడుకొన్నాను ఒకటే గోల! చంపేస్తాను అరిచారంటే" అని లోపలకి వెళ్లింది చిరాకుపడుతూ.

ఒక్క నిమిషం ప్రశాంతత వెంటనే "నీవల్లే! అంటే నీవల్లే అని గుసగుసలతో మొదలై షరా మామూలే! రాధమ్మకి అరడజనుమంది సంతానం. ముగ్గురు ఆడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు. అందరిలోకి పెద్ద శివరామ్ పదిహేను సంవత్సరాలు. ఆ తర్వాత ఇందిర, స్వర్ణ, కమలల తర్వాత సత్యం, శ్రీను ఆఖరివాడు అయిదేళ్లుంటాయి. అందరికీ ఆఖరివాడని తెగ గారం. అక్కల చంకలోనే ఉంటాడు నోట్లో వేలేసుకుని. 'అందరూ వేలుగాడు' అనేవారు.

అందరికన్నా పెద్దఅన్న హోదాలో శివరామ్ అందర్నీ అజమాయిషీ చేసేవాడు. ఆడపిల్లల్లో ఇందిర పెద్దది. కొంచెం ఆరిందాలా అన్నదమ్ములకీ, చెల్లెళ్లకీ చిన్నచిన్న సేవలు చేస్తూ, తల్లి తర్వాత తల్లిలా వ్యవహరించేది. అసలే ఉమ్మడి కుటుంబం. తాతయ్య బామ్మల గారం వలన ఎంత అల్లరి చేసినా తిట్లే కాని దెబ్బలు ఎరగరు పిల్లలు. శివరామ్‌ది ఓ పార్టీ అయితే, ఇందరది ఓ పార్టీ! అన్న పార్టీలో నుండి అక్క పార్టీలోకి, అక్కపార్టీలో నుండి అన్న పార్టీలోకి మిగతా నలుగురు జంప్ అవుతూ ఉండేవారు.

మామిడిజీడితో గోడలమీద 'జీడికి బంటు శివరామ్' అని రాసి 'శివరామ్‌కి బంటు స్వర్ణ' అలా క్రమంలో అందరిపేర్లు రాసి చివరన 'అందరికీ బంటు ఇందిర' అని రాసి మిగతా వాళ్లందరిచేత అనిపించి ఇందిరని ఏడిపించేవాడు. కమల అందంగా గోళ్లు

## నీరు తాగితే తెలివి పెరుగుతుంది

నీరు దాహాన్ని తీర్చడంతో పాటు తెలివిని కూడా పెంచుతుందని ఇటీవల లండన్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అయితే దాహం లేకున్నా నీరు తాగితే మెదడు పనిచేసే విధానంపై ప్రభావం చూపుతుందని ఇంగ్లాండ్‌కు చెందిన బ్రిస్టల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. కొంతమంది వ్యక్తులపై జరిపిన పరిశోధనలో, బాగా దాహం వేసినపుడు గ్లాసెడు చన్నీళ్లు త్రాగడం ద్వారా వ్యక్తి పనితీరులో 10శాతం తెలివితేటలు వృద్ధి చెందినట్లు, అదేవిధంగా దాహం లేకున్నా నీళ్లు త్రాగిన వాళ్ల పనితీరులో 15 శాతం తెలివితేటలు తగ్గినట్లు నిర్ధారించారు.

జె.

పెంచుకుని గోళ్లరంగు వేసుకుంటే రాత్రి అది నిద్రపోతున్నప్పుడు గోళ్లు కట్ చేసేవాడు. మర్నాడు చూసుకుని గోలపెట్టేది కమల.

ఇందిరకు సినిమాపాటలు, పుస్తకాలు అంటే ఎంతో ఇష్టం. దానికి సాయం కాస్త భావుకత ఒంటపట్టింది. అందుచేత దాని పద్ధతులు కొంచెం వెరైటీగా ఉండేవి. వేసవికాలం మామిడివళ్లు అందరూ అన్నాల్లో తింటే ఇది మాత్రం ఓపిగ్గా రసం తీసి పెద్ద గాజుగ్లాసులో పోసుకోని ఓ స్పూను వేసుకుని వరండాలో ఓ కుర్చీలో కూర్చుని రేడియోలో పాటలు వింటూ నవల చదువుకుంటూ ఈ రసాన్ని స్పూనుతో తీరిగ్గా ఆస్వాదించేది. టిఫిన్లుకూడా అలాగే తినేది. దాని అభిరుచికీ, ఓపికకీ అందరూ నవ్వుకునేవారు. ఒక్కోసారి అది అన్నీ అమర్చుకుని కూర్చున్నాక ఎవరో పిలుస్తున్నారంటూ దాన్ని లేవగొట్టి అది వచ్చేసరికి సరిగ్గా దాని స్టైల్‌లోనే తనుకూడా చేస్తూ కనిపించేవాడు. ఇంకేముంది ఇందిర ఇల్లువాడా దాని గోలతో ఏకం చేసేది. పెద్దాళ్లు రంగప్రవేశం చేసేసరికి ఎక్కడ శివరామ్? ఎటో మాయం అయ్యేవాడు.

ఒకసారి తనతో కాకుండా విడిగా అక్క చెల్లెళ్లు మ్యాట్నీ సినిమాకి వెళ్లారని, తెలిసి డైరెక్టుగా సినిమా మధ్యలో వెళ్లి "అర్జంటుగా నాన్నగారు వచ్చేయమన్నారు! మనందరం ఊరు వెడ్తున్నాం. జీపు వచ్చేసింది!" అని ఇంటికి తీసుకొచ్చేవాడు. ఇంటికొచ్చి ఏముంది? వాడినవ్వులు మిగతావారి కేరింతలు, వీళ్లందరూ ఏడుపులు, పెద్దల సముదాయింపులు.

నిద్రపోతున్న చెల్లెళ్ల జడలు ఒకరి జడలను మరొకరి జడలతో ముడెట్టేవాడు. వాళ్లు నిద్ర మత్తులో చచ్చేలా తన్నుకునేవారు. ఇందిరకి చీటికి మాటికి అలకలు ఎక్కువ? దానికి సాయం అన్నగారి చిలిపి చేష్టలు, సతాయింపులు. అందుకని తరచు అలిగి అన్నం తినడం మానేసేది. తర్వాత ఎవరో ఒకరు బ్రతిమాలితే అన్నం తినేది. ఈలోగా దాని అలకను వినోదంగా చూస్తూ "నీకే గనక సిగ్గంటూ ఉంటే ఈ రోజు అన్నం తినకూడదే ఇందిర!"అని సవాలు చేసేవాడు.

"చచ్చినా తినను" ప్రతిజ్ఞ చేసేది. దాని ఎదురుగా అందరిచేత లొట్టలు వేయిస్తూ తిన బెడ్తూ తనూ తినేవాడు. తీరా అందరూ బ్రతిమిలాడినా అన్నం తింటే అన్న దగ్గర ఓడిపోతానేమో! అని అన్నం తినేది కాదు ఇందిర.

"ఏమీ అననులే తిను!" అని హామీ ఇచ్చి తీరా తిన్నాక తమ్ముళ్లు సత్యం, శ్రీను, చెల్లెళ్లు



స్వర్ణ, కమల అందరిచేత స్లోగన్స్ చెప్పించేవాడు. "సిగ్గులేని కుక్క ఏం చేసింది?" "ఇందిరలా వచ్చి అన్నం తింది." అని అరిపిస్తూ ఇంట్లో అంతా పరుగులెత్తించేవాడు.

మిగతా అందరూ తన మాట విన్నా అన్నగార్ని గెలవలేక పోతున్నందుకు ఇందిరకి శివరామ్‌మీద గుర్రుగా ఉండేది. కచ్చిగా ఉండేది. అందుకని అర్ధరాత్రి ఎప్పుడైనా మెలుకవ వస్తే శివరామ్ నెత్తిమీద 'టపా టపా' కొట్టి గబగబా మంచం ఎక్కేసేది. దెబ్బలకి మెలుకువ వచ్చిన శివరామ్‌కి ఎవరు కొట్టారో తెలిసేదికాదు. తెల్లారాక తల్లితో అనేవాడు. "రాత్రి నన్నెవరో కొట్టినట్లు కల వచ్చిందమ్మా!" అనేవాడు. అది విన్న ఇందిర గుంభనంగా నవ్వుకునేది.

ఇందిరకి పదహారో ఏటికే పెళ్లయిపోయింది. తను అత్తారింటికెడ్తుంటే అదంరితో పాటు ఏడుస్తున్న అన్నయ్యను చూస్తే కడుపులో పేగు కదిలినట్లైంది. "ఉత్తరాలు రాస్తాను ఏడవద్దు!" అని తనే ఓదార్చింది.

పురిటికి పుట్టిల్లు వచ్చిన చెల్లెలిని ఎంతో ఆప్యాయంగా చూసుకునేవాడు. బావ దగ్గరనుండి ఉత్తరం వస్తే డబ్బులు లంచం ఇవ్వాలి. అప్పటిదాకా ఉత్తరం ఇవ్వకుండా ఏడిపించేవాడు. ఎప్పుడైనా డల్‌గా ఉంటే గుడికో, సినిమాకో బలవంతంగా తీసుకెళ్లేవాడు. మూడ్ మారాక "అవునే నువ్వైతే ఇలా ఇక్కడ మాతో సినిమాకి వచ్చావు. అక్కడ బావ ఎవరితో వెడ్తున్నాడో!" అని కవ్వించి అందరిచేతా చివాట్లు తినేవాడు. "ఇలా ఎన్నో ఇవన్నీ అన్నయ్య జ్ఞాపకాలే!" ఎందుకంటే అన్నయ్య మాతో లేడు. "వాడి జ్ఞాపకాలే మాకు మిగిలాయి. మా ఒక్కొక్కరి అనుభవాలు చెప్పాలంటే, ఈ జన్మ సరిపోదు, 'బ్లడ్ ఈజ్ థిక్కర్ దాన్ ఏ వాటర్' అన్న మాటలో ఎంతో అర్థం ఉంది. అటువంటి రక్తసంబంధాలు నిర్వీర్యం అయిపోతున్నాయి. చిన్నప్పుడు అన్నయ్యను తిట్టాం. కొట్టాం. మమ్మల్ని సతాయిస్తున్నాడని గింజుకునేవాళ్లం! అలాగే వాడు పంచిన ప్రేమని కూడా గుర్తు చేసుకుంటున్నాం. ఇలా ప్రతి తమ్ముడితో, ప్రతి చెల్లెలితో ప్రతీ ఒక్కరికి అపురూపమైన అనుబంధాలుండి తీరాలి. అప్పుడే జీవితంలో మాధుర్యం తెలుస్తుంది. వాడు మా మధ్య లేకున్నా వాడి జ్ఞాపకాలు బంగారుకల లాగా గుర్తు వస్తూంటాయి. వాడు లేడన్న కలతని మరిపిస్తుంటాయి" అంది ఇందిర.

"తమ్ముడికి మంచినీళ్లు ఇవ్వాలి అంటే అక్కకి గిట్టదు. అక్క ఏదైనా పని చెప్తే తమ్ముడికి నచ్చదు! ఇటువంటివారు పెరిగి పెద్దయ్యాక ఏ అనుబంధం మిగుల్తుంది? చదువులతో భవిష్యత్‌కి పునాదులు వేసుకుంటున్నారు. కాని "మనుష్యులతో మానవత్వపు విలువలు పెంచుకోవడం లేదు! తోడబుట్టిన వారి పట్ల, కన్నవారి పట్ల బాధ్యతలు తెలియనివారు ఆడపిల్లలయితే అత్తింట్లో ఎలా ఇముడుతారు?. సేవా దృక్పథం లేనివారు ఎక్కడా పనికిరారు!" అని వాపోయింది స్వర్ణ. ఆ మాటని అంది పుచ్చుకున్న ఇందిర.

"అప్పుడైతే ఇంటి నిండా మనుష్యులతో మెసిలితే మానవత్వపు విలువలు తెలుసుకునేవారు. ఇప్పుడు ఇంటినిండా యంత్రాలు. అందుకునే యాంత్రికత అలవర్చుకొంటున్నారు. ఇలా ఉంటే వీళ్లు ఇళ్లలో ఉన్నా ఒకటే! హాస్టల్‌లో ఉన్నా ఒకటే! ఏమీ తేడా లేదు. అక్కడైతే వార్డెన్ ఉంటుంది. ఇక్కడైతే మనం ఉంటాం!"

అంతవరకు మెలికలు తిరుగుతు బాధపడిపోతూ, బలవంతంగా అన్నీ వింటున్న మధు "ఇవన్నీ చెప్పటం! ఈ పిల్లలింతే! అని తిట్టుకోవటం వెయ్యోసారి! మీ ఎనర్జీ అంతా వేస్ట్! వీళ్లు మాకేం చెయ్యరు, మేం కూడా ఏం చెయ్యం! 'అన్నా నీ అనురాగం' అని వాళ్లు పాడరు. నీపాదంమీద పుట్టుమచ్చనే చెల్లెమ్మా! అని మేము పాడం. అయితే అందరం కలసి ఒకటే పాడతాం "అది కాలేజి స్టైలే... కా... కా... కాలేజి స్టైలే" అని పాడుతూ లేచి స్టెప్స్ వేస్తూ టి.వి. ఆన్ చేసి ఎమ్.టి.వి. పెట్టాడు. అందులో పాటలు చూసి మొత్తం నలుగురూ గోల మొదలు పెట్టారు.

ఆ గోలకి "ఖర్మ, పద కాస్త కాఫీ అయినా తాగుదాం, వీళ్లకి చెప్పడం చెవిటివాడి ముందర శంఖమూదినట్లే!" అని వంటింట్లోకి దారి తీసింది ఇందిర. అక్కని అనుసరించింది స్వర్ణ. మారుతున్నకాలంలో మారిపోతున్న పిల్లల్ని చూసి నిట్టూరుస్తూ.

■